# ‘బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన తగదు’

**అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే:** బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జనతో ప్రజలకు తీవ్ర నష్టాలు కలుగుతాయని, ఈ పద్ధతి విడనాడాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కన నాతయ్యపాలెంలో బుధవారం జీవీఎంసీ ఏర్పాటు చేసిన ప్రజా మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలని, లేనివారు జీవీఎంసీ కార్యాలయంలో సంప్రదిస్తే నిర్మాణానికి నిధులు కేటాయిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ వెంకటరమణ, స్థానిక తెదేపా నాయకులు కాకి గోవిందరెడ్డి, పప్పు రాజారావు, పి.వి. రమణారావు, కోళ్ల అప్పలనాయుడు, శ్రీరాం రాజేశ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**పనుల అడ్డగింత..**

నాతయ్యపాలెం శ్మశానం గేటు ముందు జీవీఎంసీ చేపట్టిన ప్రజా మరుగుదొడ్ల నిర్మాణాన్ని బుధవారం గ్రామస్థులు అడ్డుకున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయితే శ్మశానంలోకి వాహనాలు వెళ్లేందుకు మార్గం ఉండదని స్థానికులు పేర్కొన్నారు. జీవీఎంసీ ఏఈ సుమిత్ర ఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. గ్రామస్థుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



ప్రజా మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా, తదితరులు